## శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు




9లో..




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

ఆదివారం 2 ఫిబ్రవరి 2025 పేజీలు 10


# ప్రజల నడ్డివిరిచిన కేంద్ర బడ్జెట్




బడా కార్పొరేట్ శక్తుల భరోసా ఇచ్చిన కేంద్ర బడ్జెట్

కేంద్ర బడ్జెట్ నిరసిస్తూ బడ్జెట్ పత్రాల దహనం

2 లో..

నర్సంపేట/ప్రజాజ్యోతి

నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలి వద్ద బడ్జెట్ పత్రాలను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ నాయక్, సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి మాట్లాడుతూ. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజలను ంచన చేసి బడా కార్పొరేట్ శక్తులకు ఉడిగం చేసే విధంగా ఉందని, ప్రజలకు ఆసరాగా లేని బడ్జెట్ వేశపెట్టారని 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదని కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు.

## సింగరేణిని తలదన్నే విధంగా ఇసుక మాఫియా



5లో..

## ఇసుక మాఫియాకు కూత వేటు దూరంలో పోలీస్ స్టేషన్ - ఎమ్మార్వో కార్యాలయం

### దాగుడు మూతలు ఆడుతున్న ఎస్సై - ఎమ్మార్వో

ఐనవోలు ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి ): హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలో ఇసుక దందా జోరుగా సాగుతోంది మండలంలోని నందనం, రాంనగర్, జగ్గయ్య గూడెం , లింగమో రి గూడెం, ఆకేరు వాగులో ఇసుక దందా రోజు లక్షల రూపాయల్లో వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. బొగ్గు ఉత్పత్తి సింగరేణి నీ తల తన్నే విధంగా హిటాచ్, జెసిబి లతో వందల ట్రాక్టర్ ల తో ఇసుకను తోడుతున్నారు.



## పరామర్శ

**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి 1,**
మండల కేంద్రంలోని మహమ్మద్ మునీర్ పాషా అనారోగ్యంతో మృతి చెందగా బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మృతుడికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియపరచి ఆర్థిక సాయం అందించారు. వారి వెంట మండల యూత్ అధ్యక్షులు తోట నవీన్ పాండ్రాల వీరస్వామి పిట్ట సురేష్ ఆరెపల్లి సమ్మయ్య పెరుమాండ్ల రవీందర్ తాటి పెల్లి శ్రీనివాస్ ఎలేటి రాజు లో ఉన్నారు

# ప్రజల నడ్డివిరిచిన కేంద్ర బడ్జెట్

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. దేశమంటే మట్టి కాదోయో దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్ గారూ, దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం పదిసంవత్సరాలనుండి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం□. 2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారని ప్రశ్నించారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా అని విమర్శించారు .ఇది కేంద్ర బడ్జెట్ లా లేదు, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్ లాగా ఉందని అన్నారు తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు అని విమర్శించారు తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది. కేంద్ర జీడీపీకి 5.1శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయిందని ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం తెలంగాణకు నిధులు కేటాయించక పోవడం దారుణమని అన్నారు . రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీ చేసిందేం లేదు అని కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో బిజెపి ఎంపీలు విఫలమయ్యారని .బిజేపీ పార్టీ తీరు వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని నిధుల కేటాయింపు సంగతి దేవుడెరుగు, విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కూడా కేంద్రం నెరవేర్చలేకపోయిందని .కేంద్రానికి మద్ధతు పలికిన జనతాదళ్ (యూ) బీహార్‌లో వివిధ అభివృద్ధి పనులకు గతేడాది రూ. 26,000 కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గయాలో పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలకు సాయం తదితరాలు పొందింది.ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్ లో బిహార్ కు మరిన్ని వరాల జల్లు కురిపించారు.బిహార్ లో మఖాన బోర్డు ఏర్పాటు,మిథిలాంచల్ లో వెస్టర్న్ కోసి కెనాల్,ఐఐటీ పాట్నా విస్తరణ,బిహార్ లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు,ఫడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.8 సీట్లు ఇచ్చి బీజేపిని గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు మొండి చెయ్యి ఇచ్చారని 8 మంది బిజేపీ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవు అని అన్నారు తెలంగాణలో ప్రాజెక్టుల సంగతి ఏమిటి? పునర్విభజన చట్టం హామీల పరిస్థితి ఏమిటి దేశ ప్రయోజనాలు కాపాడటంలో బీజేపీ వైఫల్యం చెందిన విషయాన్ని దేశ ప్రజలు గమనించాలని అన్నారు ఈ కార్యక్రమం లో ప్రజసంఘాల నాయకులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి భూక్య సమ్మయ్య, జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, పుచ్చాకాయల కృష్ణ రెడ్డి,గడ్డమీద బాల కృష్ణ, కంది కొండ రాజు, శ్రీనివాస్ రెడ్డి బుర్రి ఆంజనేయులు, పిండి రాములు నర్సింహా రెడ్డి, సుధాకర్ ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న ఇప్ప సతీష్,సారయ్య,కార్తీక్ అనిల్ విలియం,నెహ్రూ మల్లయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు ఐలయ్య కు సన్మానం

**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి 1,**
సీనియర్ ప్రజాపక్షం మండల పాత్రికేయుడు కాట్రేవుల ఐలయ్య కు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు పొందిన సందర్భంగా శనివారం ప్రెస్ క్లబ్ యందు యాదవ సంఘం మండల అధ్యక్షులు కాట్రేవుల కుమార్ యాదవ్ జిల్లా డివిజన్ కమిటీ అధ్యక్షులు చిలుకల రాయకమురు యాదవ్ లు శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని గోపాల్పూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కాట్రేవుల ఐలయ్యకు రానున్న రోజులలో మరిన్ని అవార్డులు అందుకోవాలని వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరి నరేష్ నక్క భాస్కర్ గజ్జి రవి భాషా బోయిన రాయకమురు వేముల హరీష్ వడ్నాల పర్వతాలు బురి రమేష్ గొర్రె రాజయ్య చిగురు రాజకుమార్ కంచర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు



## ఎస్బీఐ బ్యాంకు సిబ్బందిపై దాడి

**మరిపెడ,ఫిబ్రవరి01(ప్రజాజ్యోతి):**




లోన్ తాలూకు స్టేట్ మెంట్ ఇవ్వటం ఆలస్యమైందని ఆవేశంతో ఆర్టీఐ మాజీ కమిషనర్ శంకర్ నాయక్,అతడి కుటుంబసభ్యులు తమపై భౌతిక దాడి చేసినట్లు శనివారం మరిపెడ ఎస్బీఐ బ్యాంకు సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు.బ్యాంకు సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం..మాజీ ఆర్టీఐ కమిషనర్ గుగులోతు శంకర్ నాయక్ సోదరుడు రాజు ఆయన తల్లి సాలి గ్యారంటర్ గా2020లో పీఎంఈజీలో లోన్ తీసుకోవటం జరిగింది.అనంతరం నెలలు గడుస్తున్నా వాయిదాలు కట్టకుండా ఉండటంతో వారి అమ్మ గ్యారంటర్ అకౌంట్ నుంచి 2022లో సుమారు రూ.20లక్షలు బ్యాంకు జమ చేసుకుని లోన్ క్లోజ్ చేశారు.అయితే గత పది రోజులుగా క్లోజ్ అయిన లోన్ పాత స్టేట్ మెంట్ కావాలి ఆర్టీఐ మాజీ కమిషనర్ శంకర్ నాయక్ బ్యాంకు మేనేజర్ ను అడుగుతుండగా,మేనేజర్ సదరు పర్సన్ లేదా గ్యారంటర్ కు మాత్రమే స్టేట్ మెంట్ ఇవ్వటం జరుగుతుందని,అదర్ పర్సన్ కు ఇవ్వటం జరగదని సమాధానమిస్తూ వస్తున్నారు.ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం కూడా ఆర్టీఐ మాజీ కమిషనర్ తల్లి,భార్యతో కలిసి వచ్చి మళ్లీ స్టేట్ మెంట్ ఇవ్వాలని ఘర్షణకు దిగారు.మేనేజర్ ససేమిరా అనటంతో ఆగ్రహించి ఒక్కసారిగా మేనేజర్,ఫీల్డ్ ఆఫీసర్లపై శంకర్ నాయక్ భార్య భౌతిక దాడి చేసినట్లు బ్యాంకు సిబ్బంది తెలిపారు.అనంతరం పోలీసులు స్టేషన్ తీసుకెళ్తుండగా అక్కడి నుంచి పరారయ్యాడు.ఈ మేరకు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఇసుక క్వారీల్లో ఇష్టా రీతిన పైసా వసూల్

**చోద్యం చూస్తున్న టీజీ ఎం డి సి పిఓ**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో నడుస్తున్న ఇసుక క్వారీలు ఇష్ట రీతిన వసూలు చేసిన పి ఓ చోద్యం చూస్తు ప్రోత్సహిస్తూ సొమ్ము చేస్తూ ఇక్కడి సహజ వనరులు దోచుకుంటున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు. ఇలాంటి వస్సులకు పాటు పడ్తున్న క్వారీ యజమానులపై చర్యలు తీసుకోవాలి పలు మార్లు రాత రూపకం లో ఇచ్చిన కూడా స్పందించడం లేదని అంటే పిఓ పాత్ర ఉన్నట్లే అనీ వనరులను దోచుకుంటూ ఇష్ట రీతిన వ్యవహరిస్తున్న తీరుపై ఉన్నత అధికారులు స్పందించి బకెట్ దందా జరగకుండా చర్యలు తీసుకోవాలని అధిక వసూళ్లకు చెక్ పెట్టాలని కొరారు.పి ఓ శ్రీరాములును కలవడానికి పలు మార్లు వచ్చినా వుండక పోవడం తో ఆఫీసు తలుపుకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందనీ ఎప్పుడు వచ్చిన సార్ సైట్ లో వున్నారని సిబ్బంది చెప్తున్నారే తప్పు యే క్వారీ సైట్ లో వుంటున్నడనేది చెప్పడం లేదని తనిఖీల్లో కి వెళ్తున్న పీ ఓ గారికి అక్రమ వసూళ్లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇకనైనా ఈ దందా కు స్వస్తి చెప్పాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షులు జిల్లెల నాగరాజు,యువసేన మండల అధ్యక్షులు రవితేజ, సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య, కాళేశ్వరం గ్రామ మాజీ అధ్యక్షులు చకినారపు గణపతి, కళాకారుడు మంచినీళ్ల మదు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల నడ్డివిరిచిన కేంద్ర బడ్జెట్

**బడా కార్పొరేట్ శక్తుల భరోసా ఇచ్చిన కేంద్ర బడ్జెట్**

**కేంద్ర బడ్జెట్ నిరసిస్తూ బడ్జెట్ పత్రాల దహనం**



**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలి వద్ద బడ్జెట్ పత్రాలను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ నాయక్, సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి మాట్లాడుతూ. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజలను వంచన చేసి బడా కార్పోరేట్ శక్తులకు ఉడిగం చేసే విధంగా ఉందని, ప్రజలకు ఆసరాగా లేని బడ్జెట్ ప్రవేశపెట్టారని 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదని కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు .ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. దేశమంటే మట్టి కాదోయి దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్ గారూ, దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం పదిసంవత్సరాలనుండి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం0. 2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారని ప్రశ్నించారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా అని విమర్శించారు .ఇది కేంద్ర బడ్జెట్ లా లేదు, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్ లాగా ఉందని అన్నారు తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు అని విమర్శించారు తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది. కేంద్ర జీడీపీకి 5.1శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయిందని ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం తెలంగాణకు నిధులు కేటాయించక పోవడం దారుణమని అన్నారు . రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీ చేసిందేం లేదు అని కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో బిజెపి ఎంపీలు విఫలమయ్యారని .బిజేపీ పార్టీ తీరు వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని నిధుల కేటాయింపు సంగతి దేవుడెరుగు, విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కూడా కేంద్రం నెరవేర్చలేకపోయిందని .కేంద్రానికి మద్దతు పలికిన జనతాదళ్ (యూ) బీహార్‌లో వివిధ అభివృద్ధి పనులకు గతేడాది రూ. 26,000 కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గయాలో పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలకు సాయం తదితరాలు పొందింది.ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్ లో బిహార్ కు మరిన్ని వరాల జల్లు కురిపించారు.బిహార్ లో మఖాన బోర్డు ఏర్పాటు,మిథిలాంచల్ లో వెస్టర్న్ కోసి కెనాల్,ఐఐటీ పాట్నా విస్తరణ,బిహార్ లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు,ఫడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.8 సీట్లు ఇచ్చి బీజేపిని గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు మొండి చెయ్యి ఇచ్చారని 8 మంది బిజేపీ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవు అని అన్నారు తెలంగాణలో ప్రాజెక్టుల సంగతి ఏమిటి? పునర్విభజన చట్టం హామీల పరిస్థితి ఏమిటి దేశ ప్రయోజనాలు కాపాడటంలో బీజేపీ వైఫల్యం చెందిన విషయాన్ని దేశ ప్రజలు గమనించాలని అన్నారు ఈ కార్యక్రమం లో ప్రజసంఘాల నాయకులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి భూక్య సమ్మయ్య, జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, పుచ్చాకాయల కృష్ణ రెడ్డి,గడ్డమీద బాల కృష్ణ, కంది కొండ రాజు, శ్రీనివాస్ రెడ్డి బుర్రి ఆంజనేయులు, పిండి రాములు నర్సింహా రెడ్డి, సుధాకర్ ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న ఇప్ప సతీష్,సారయ్య,కార్తీక్ అనిల్ విలియం,నెహ్రు మల్లయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భాజపా జిల్లా అధ్యక్షుడి రేసులో మోరే రవీందర్ రెడ్డి



**మొగుళ్లపల్లి ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడి రేసులో మోరే రవీందర్ రెడ్డి దూసుకెళుతున్నట్లు సమాచారం. విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలే లక్ష్యంగా ఏబీవీపీలో క్రియాశీలకంగా పని చేసిన రవీందర్ రెడ్డి బీజేవైఎం, బిజెపి పార్టీలలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన బిజెపి పార్టీ పటిష్టతకు నిరంతరం శ్రమిస్తూ..నిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తూ..ప్రజల హృదయాలను గెలుచుకున్న ఆయనకు బిజెపి జిల్లా అధ్యక్షుడి బాధ్యతలు అప్పగిస్తే పార్టీ మరింత బలోపేతమై జిల్లాలోని రెండు అసెంబ్లీ స్థానాలలో కమలం జెండా ఎగురవేయడం ఖాయమని భావిస్తున్న అధిష్టానం ఆయన వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలియ వచ్చింది. కాగా బిజెపి జిల్లా అధ్యక్షుడి రేసులో ఐదుగురు ఉన్నట్లు సమాచారం.

# పంటల మద్దతు ధరన్కురైతుల వ్యవసాయాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్

**సామాన్యుడిపై బారాలు మోపడమే లక్ష్యంగా బడ్జెట్**

**తెలంగాణ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్లో మొండి చేయి**

**అంకెల గారడితో అభివృద్ధి అంటూ మభ్యపెడుతున్న మోడీ ప్రభుత్వం**

**ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**



**నర్సంపేట/ప్రజాజ్యోతి :** రైతులను దేశీయ వ్యవసాయాన్ని దివాలా తీయించి కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కుట్రలో భాగంగానే పంటల మద్దతు ధర చట్టం, ఉత్పత్తి ఖర్చుల తగ్గింపు ప్రస్తావన లేకుండానే కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టడం ఆందోళనకరమని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నామని గొప్పలు చెప్పుకొంటు ఆచరణలో చేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకమన్నట్లు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించి దోచుకునే విధంగా బడ్జెట్ రూపకల్పన చేస్తున్నారని దేశానికి వెన్నుముక అయినా దేశీయ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించకుండా రైతులు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర చట్టం ప్రకటించకుండా పంటల ఉత్పత్తి ఖర్చులను తగ్గించకుండా వ్యవసాయ పారిశ్రామిక అభివృద్ధిని చేపట్టకుండా దేశ అభివృద్ధి ఏ విధంగా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. 50.65 లక్షల కోట్ల రూపాయల అంచనా బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కేటాయించింది నామ మాత్రమేనని, పేద మధ్యతరగతి ప్రజల కనీస నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించే విధంగా ధరల నియంత్రణ నిధి ఏర్పాటు చేయకపోవడం విడ్డూరమన్నారు. యువతకు ఉపాధి కల్పనకు సరైన కార్యాచరణ ప్రకటించకుండా కేవలం చిన్న మధ్యతరగతి పరిశ్రమలకు ప్రోత్సాహకాలు మాత్రమే ప్రకటించారని. బీహార్ ఏపీ రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి మాత్రం కనీస నిధులు కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా ప్రచార ఆర్భాటాలు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే పనులు మాని క్షేత్రస్థాయిలో రైతులకు కూలీలకు కార్మికులకు ఉపయోగపడే బడ్జెట్ గా రూపకల్పన చేసి ఆచరణలో వికసిత్ భారత్ గా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు.

# మాదిగ ఆకాంక్ష ను చాట్ అందుకే లక్షల డప్పు లు వేల గొంతులు

**మహాజన సోషలిస్ట్ పార్టీ.వరంగలజిల్లా అధ్యక్షులు దళితరత్న కల్లే పెల్లి ప్రణయ్ దీప్ మాదిగ**



**నర్సంపేట/ప్రజాజ్యోతి:** నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ నగర కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. పోస్టర్ ఆవిష్కరణ అనంతరం సమావేశానికిసభా.ధ్యక్షులుగా.కొలకలూరి నిరంజన్ మాదిగ ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులు నిర్వహించగా ముఖ్యఅతిథులుగా. దళిత రత్న కల్లే పెల్లి ప్రణయ్ దీప్ మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ జాతీయ తడుగులవిజయ్మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యక్రమాన్ని. దేశించి మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం 30 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా ఉద్యమ నేపథ్యం దండోరా దళపతి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో కొనసాగుతుంది సామాజిక ఉద్యమం సాంస్కృతిక ఉద్యమంగా రూపాంతరం నేడు మాదిగల ఆకాంక్షను చాటే లక్షల డబ్బులు వేల ఉద్యోగ నోటిఫికేషన్ లో వర్గీకరణను విస్తరింప చేస్తామని అవసరమైతేఆర్డినెన్సునుతీసుకొస్తా అని మాటిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉంటే తాము రోడ్ ఎక్కే పరిస్థితి వచ్చేది కాదని నాయకులు వివరించారు నిరసనలో భాగమే మాదిగ హక్కులను కాపాడుకోవడం లక్షల డ డప్పు లు వేల గొంతులు సాంస్కృతిక ఉద్యమాన్ని తీసుకోవడం జరిగింది చలో హైదరాబాద్ ఫిబ్రవరి 7న విజయవంతం చేయండి దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల నుండి లక్షలాదిగా.డప్పు.లతో మాదిగ జాతి ప్రజలు స్వచ్ఛందంగా. కదిలి రావాలని పిలుపు ఇస్తున్నాం కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమ ప్రతినిధులు. చింతం సిద్ధూ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాలహరీష్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నర్సంపేట. మునిగే యాకూబ్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు.వేల్పు.గొండరాజు ఎమ్మార్పీఎస్ సీనియర్ మాదాసిబాబు మాదిగ పరిశుద్ధ కార్మికుల నగర అధ్యక్షులు నర్సంపేట టౌన్ గుండేటివీరేశం మాదిగ పారిశుద్ధ కార్మికుల నగర కార్యదర్శి. నాయకులు. సాంబయ్య ఆర్పే రాష్ట్ర కార్యదర్శిబోయిని నారాయణ జాంబవ్ మునిగే యాకూబ్ మాదిగ ఎం.ఎస్.పి నాయకులు మాదాసిబాబు మాదిగ పాశు ద్ధ్యకార్మికుల సంఘం నగర అధ్యక్షులు గుండేటి వీరేశం మాదిగ పారిశుద్ధ కార్మికుల సంఘం కార్యదర్శి నర్సంపేట టౌన్ రాజు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

**ఐడిబిఐ బ్యాంక్ డీజీఎంరాహుల్**

**గణపురం ప్రజాజ్యోతి :** విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఐడిబిఐ బ్యాంక్ డీజీఎంరాహుల్ కె అన్నారు. శనివారం మండలంలోని చెల్పూర్ ఉన్నత పాఠశాలలో ఐడిబిఐ బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో ఫర్నిచర్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ెల్పూర్ హై స్కూల్ లో విద్యార్థులకు స్టడీ చేర్స్, ప్యాడ్స్, ఆఫీస్ చేర్స్, టేబుల్స్ పంపిణీ చేశారు. అశోక్ సార్ అధ్యక్షన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. భూపాలపల్లి మేనేజర్ జాటోత్. భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులందరు బాగా చదివి ఉన్నత స్థానాలకువెళ్లి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,చదివిన స్కూల్ కు పేరు తీసుకురావాలని కోరారు. ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ బ్యాంక్ సిబ్బంది గట్టు శివశంకర్ గౌడ్, శరత్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# విద్యాశాఖలో అవినీతికి కేరాఫ్ గా మారిన జయదేవ్ ను సస్పెండ్ చేయాలి

**– బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏసిజిఈ,జిల్లా సైన్స్ అధికారిగా పనిచేస్తూ పరీక్షల్లో చూచి రాతలను ప్రోత్సాహిస్తూ అక్రమంగా డిప్యూటేషన్లు,పదోన్నతులు ఇప్పిస్తూ అవినీతికి పాల్పడుతున్న అప్పని జయదేవ్ ను వెంటనే సస్పెండ్ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ)ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ డిమాండ్ చేశారు.విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని తన జేబు సంస్థగా భావిస్తూ లంచాలకు మరిగిన అతని అక్రమాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని కోరారు. తాను పనిచేయాల్సిన పాఠశాలలో విద్యార్థులు సబ్జెక్టు కొరతను ఎదుర్కొంటున్నారని, అయినా పాఠాలు చెప్పడం తన స్థాయి కాదన్నట్లు ప్రవర్తిస్తున్న జయదేవ్ పై కఠినచర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజాస్వామ్య పద్ధతిలో అతని అక్రమాలను ప్రశ్నిస్తున్న సంఘాలను బ్లాక్ మెయిల్ చేస్తూ తన పబ్బం గడుపుకోవాలని ప్రయత్నించడం సిగ్గు చేటన్నారు.పరీక్షలు, పదోన్నతులు, డిప్యూటేషన్లు, బదిలీలలో దళారీ పాత్ర పోషిస్తూ,ఆర్థిక



ఆరాచకత్వానికి కేరాఫ్ అడ్రస్ గా మారిన జయదేవ్ పై ఉన్నతాధికారులు శాఖా పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యాశాఖలో అవినీతి అక్రమాలను అరికట్టకపోతే బహుజన విద్యార్థి సంఘాల సంయుక్త కార్యాచరణతో భవిష్యత్తు పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ) నాయకులు కొలుపుల శ్రీధర్,కర్నె ఈశ్వర్,బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్)జిల్లా కార్యదర్శి సాయినాథ్,రమేష్,జగన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మూలకు పడ్డ పంచాయతీ ట్యాంకర్

**లక్షల రూపాయలు వృధా**

**పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి**

**మంగపేట, ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి ):**

మండలంలోని బాలన్నగూడెం గ్రామంలోని గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఉపయోగించే వాటర్ ట్యాంకర్ నిరూపయోగంగా రోడ్డు పక్కన టైర్లలో గాలిలేకుండా పక్కకు పడవేసి దర్శనమిస్తుంది.గత ప్రభుత్వంలో కలెక్టర్ ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ కొనుగోలు చేయించి మొక్కల సంరక్షణ కోసం ట్యాంకర్ ను ప్రతి గ్రామపంచాయతీకి కొనుగోలు చేయించారు. కానీ అన్ని రూ. లక్షలు పెట్టి ప్రజాధనాన్ని రోడ్డు మీద పోసినట్టు గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్ ను రోడ్డు పక్కన పెట్టి ఇప్పటివరకు మొక్కలకు నీరు పోయలేదంటే ట్యాంకర్ ను ఎంతగా ఉపయోగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. రూ. లక్షల గ్రామపంచాయతీ ధనాన్ని ఇలా వృథాగా పని లేకుండా ఖర్చు పెట్టడం దేనికని గ్రామస్తులు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకర్ కు పెట్టిన ఖర్చుతో ఒక వాడలో సీసీ రోడ్ వేయ్యొచ్చని, ఇలా వృథాగా మూలనపడవేసే



వాటికి ఖర్చు చేయడం దేనికని అవేదన చెందుతున్నారు. ట్యాంకర్ కొనుగోలు చేసినప్పటి నుండి అదే గ్రామంలో రోడ్డు పక్కన టైర్లల్లో గాలి తగ్గిపోయి తుప్పు పట్టి అలానే ఉంది తప్ప దానితో ఇప్పటివరకు పని చేయించలేదని గ్రామస్తులు వాపోతున్నారు. పల్లె ప్రకృతి వనంలో మొక్కలు చనిపోతున్నా ఒక్కరోజు కూడా ట్యాంకర్ తో నీళ్ళు పోసిన పాపాన పోలేదని.. అలాంటప్పుడు ఈ ట్యాంకర్ ఎందుకు కొనుగోలు చేశారో అధికారులు సమాధానం చెప్పాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇకనైన ట్యాంకర్ ను ఆ రోడ్డు పక్కనుండి తీసి మొక్కల పెంపునకు నీళు ళ పట్టడానికి ఉపయోగించాలని ప్రజలు కోరుతున్నారు.

# కులాంతర వివాహం చేసుకున్న వారిభద్రతకు ప్రత్యేక చట్టం తేవాలి

**రాజమల్ల సుకుమార్ తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షులు**

**మంగపేట, ఫిబ్రవరి, 01(ప్రజా జ్యోతి ):** తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో జరిగిన కులదూరంకార హత్యను తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని గత ఐదు నెలల క్రితం దళితుడేనా వడ్లకొండ కృష్ణ మరియు బిసి కులానికి చెందిన భార్గవి కులాంతర వివాహం చేసుకున్నారు దీంతో తమ కుటుంబ పరువు పోయిందనే నెపంతో భార్గవి కుటుంబ సభ్యులు కృష్ణాను హత్య చేశారు ఈ నిందితులపై గతంలో అనేక కేసులున్నాయి వీరిని అరెస్టుతోనే సరిపెట్టకుండా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుచేసి కఠిన శిక్ష పడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భార్గవికి ప్రభుత్వ ఉద్యోగం తో పాటు భద్రత కల్పించాలని కృష్ణ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా కమిటీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చట్టాలు ఎన్ని వచ్చినా కులాంతర్వాహం చేసుకున్న వారిపై హత్యలు దాడులు బహిష్కరణ జరుగుతున్న ప్రభుత్వాలు రక్షణ వ్యవస్థలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కులం తర్వాత చేసుకున్న వారికోసం ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని మాల మహానాడు డిమాండ్ చేస్తుంది రాష్ట్రంలో కులదూరంకార హక్కులు జరుగుతున్నాయని వీటిని కళారూపాలు ఇతర ప్రసారం సాధారణ ద్వారా ప్రజలను చైతన్య పరిచి పెట్టడం



జరిగిన వెంటనే నిర్మిత కాలువలో విచారణ జరిపి వారికి భరోసా ఇవ్వాలని సుకుమార్ రాష్ట్ర ప్రభుత్వ0 ని కోరారు

# గద్దర్ పద్మశ్రీ అవార్డును వ్యతిరేకస్తే ఊరుకునేది లేదు

**మిట్టపల్లి మిత్రమండలి మండల ఇంచార్జ్ క్యాతారాజు రమేష్**

**మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి:** ప్రజా యుద్ధనౌక గద్దర్ జాతికి చేసిన సేవను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును సిఫార్సు చేస్తే కేంద్ర మంత్రి బండి సంజయ్ గద్దర్ ను కించపరిచేలా మాట్లాడడం హేయనీయమని మిట్టపల్లి మిత్రమండలి మండల ఇంచార్జ్ క్యాతరాజు రమేష్ అన్నారు. గద్దర్ దళిత సామాజిక వర్గం మాల కుటుంబంలో పుట్టి తనకోసం ఏ రోజు పని చేయలేదని పేద పీడిత బడుగు బలహీన వర్గాల కోసమే ఆయన పోరాటం సాగించారని అన్నారు. గద్దర్ బిజెపి వాళ్ళ మీద దాడులు చేయాలని ఎక్కడ



ప్రకటించలేదని కానీ ప్రతిసారి బిజెపి వాళ్లు గద్దర్ పై కుట్రలు చేస్తూనే ఉన్నారని ఈ సరైన పద్ధతి మానుకోవాలని బండి సంజయ్ లాంటి మతతత్వ వాదులను హెచ్చరిస్తున్నామన్నారు. గతంలో ప్రభుత్వానికి మావోయిస్టులకు జరిగినా చర్చలలో కూడా క్రియాశీలక పాత్ర పోషించిన వ్యక్తి,గద్దర్ అని తెలంగాణ ఉద్యమంలో కూడా తెలంగాణ నినాదాన్ని తన గొంతుకతో ప్రముఖ పాత్ర పోషించారని కొనియాడారు. గద్దర్ మరణానంతరం మోడీ వారి కుటుంబానికి గొప్ప వ్యక్తి అని లేఖ రాసిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. దేశ ప్రధాని మోదీ గద్దర్ సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డును సిఫార్సు చేస్తే ఆడుకోవడం సిగ్గుచేటన్నారు. పద్మశ్రీ అవార్డుకు గద్దర్ ను ఎంపిక చేయడాన్ని అడ్డుకోవాలని చూస్తే ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు.

# జిల్లా సైన్స్ అధికారిని జయదేవ్ ని సస్పెండ్ చేయాలి

**– ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సోడి అశోక్**



**మంగపేట, ఫిబ్రవరి01(ప్రజా జ్యోతి ):** జిల్లాలోనే మారుమూల ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులను అక్రమ డిప్యుటేషన్ చేస్తున్న జిల్లా సైన్స్ అధికారి జయదేవ్ ని సస్పెండ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సోడి అశోక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం నుంచి అధికారులకు ఎన్నోసార్లు తెలియజేసిన గాని అధికారులు ఇప్పటివరకు ఎందుకు పట్టించుకోవడంలేదని అన్నారు అధికారులు నిద్రపోతున్నారా లేకపోతే దున్న పోతు మీద వర్షం పడినట్టు చూస్తున్నారు అనీ ఆయన డిమాండ్ చేశారు గత%శీ% నుంచి అనేకసార్లు చెప్పినా జిల్లా సైన్స్ అధికారికి జయదేవ్ ని ఎందుకు సస్పెండ్ చేయలేదని వారు ప్రశ్నించారు చలగాటం ఆడుతున్న జిల్లా సైన్స్ ఆఫీసర్ జయదేవ్ ని సస్పెండ్ చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులను సమీకరణ చేసి జిల్లా విద్యాశాఖ డిఈవో కార్యాలయం ముట్టడి కార్యక్రమం పెద్ద ఎత్తున పెడతామని వారి డిమాండ్ చేశారు.

# ఆర్థిక సహాయం చేసిన మొగిలిచర్ల సందీప్

**నర్సంపేట/ప్రజాజ్యోతి**



నర్సంపేటకు చెందిన నాయి బ్రాహ్మణ సోదరుడు కురుమిళ్ళ కృష్ణ అనారోగ్యంతోస్వర్గస్తులైనారు వారి కుటుంబానికి ఆర్థిక స్థితి దృష్టిలో పెట్టుకొని ఈరోజు నర్సంపేట లోని నర్సంపేట కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి మొగిలిచర్ల సందీప్ నాయిబ్రహ్మ పేదరికం అర్థం చేసుకొని ఒక న్యాయ బ్రహ్మ సోదరునిగా తన వంతుగా 50 కిలోల బియ్యాన్ని అందించారు. అంతేగాక నిరుపేద నాయి బ్రాహ్మణ సోదరులను ప్రభుత్వం గుర్తించి అందరికీ డబుల్ బెడ్ ఇల్లు ఇయ్యాలని డిమాండ్ చేశారు. కుల వృత్తి చేసుకునే న్యాయబ్రహ్మలకు పించిని ఇవ్వాలని కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయి బ్రాహ్మణ సేవా జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి మరియు నర్సంపేట మండల మాజీ అధ్యక్షుడు నరసయ్య నర్సంపేట గ్రామ అధ్యక్షులు మొగిలిచర్ల రాజయ్య మరియు కార్యదర్శి రాస మల్ల రంజిత్ కుమార్ యువ నాయకులు మొగిలిచర్ల రాజు రాకేష్ రాజశేఖర్ నర్సంపేట గ్రామీణ గ్రామీణ పెద్దలు నరసయ్య సమ్మెట వెంకన్న వాస్తవులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చేయూత

**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి) :**

మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు రాపోలు జనార్ధన్ (50), ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులు పేదరికం దృష్టిలో ఉంచుకొని సహాయం కోరగా బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ కార్యదర్శి పసునూరి సురేష్ చొరవ తీసుకొని సొసైటీ సభ్యులు మరియు చిన్న ఆగయ్య, పోయాల్కర్ చిదాన్వి శ్రీ, పల్లె అనిల్, తుమ్మ ప్రశాంత్, మేక సందీప్, నిఖిల్ తదితరులతో బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. సహాయ సహకారాలు అందించిన దాతలకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



# భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

**– మరిపెడ మండల అధ్యక్షులు ధరావత్ వెంకన్న**



**మరిపెడ,ఫిబ్రవరి01(ప్రజాజ్యోతి)** కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన చేసుకోవాలని,భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం కృషి చేస్తుందని భవన నిర్మాణ సంఘం మరిపెడ మండల అధ్యక్షుడు ధరావత్ వెంకన్న అన్నారు.శనివారం ఆ సంఘానికి సంబంధించి నూతన క్యాలెండర్ ను సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న కార్మికులు ఐక్యతగా ఉండాలని,సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.లేబర్ కార్డులకు కేవలం రూ.250మాత్రమే ఉంటుందని,ఎవరు కూడా అంతకు మించి చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. కుమార్తె వివాహాలు, ప్రమాదాలు జరిగిన బీమాలను కూడా యూనియన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరిత గతిన వచ్చేలా కృషి చేస్తుందన్నారు. కార్మికులు ఎవరి మాటలకు లొంగకుండా సంఘం నియమనిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బానోతు మల్చూర్, ఉపాధ్యక్షుడుఎర్రమల కొండయ్య,గౌరవ సలదారుడు అల్వాల ఉపేందర్ ప్రజాపతి,గౌరవ సలహాదారుడు బోగోజు రత్నాచారి సెంట్రింగ్,గౌరవ సలదారుడు మల్లేష్ సెంట్రింగ్,అధ్యక్షుడు మార్బుల్ రమేష్,ఉపాధ్యక్షుడు దేవరశేటీ కృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శి మట్టి మురళి, గంజి శీను,నరేష్,రాడ్డు ఉపేందర్,రామగిరి వెంకటేశ్వర్లు పెయింట్, చంటి, శత్రు,సైదులు,భాష, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# లక్షల్లో అవినీతిని నిరూపించాలి

**– దళిత ఉద్యోగిపై అక్కసుతో ఓ సామాజికవర్గ ఆరోపణలు**

**– -ఫీల్డ్ అసిస్టెంట్ పై తప్పుడు ఆరోపణలు తగవు**

**యల్లంపేట అంబేద్కర్ యువజన సంఘం,గ్రామస్తులు**



**మరిపెడ,ఫిబ్రవరి01(ప్రజాజ్యోతి):** దళిత ఉద్యోగిపై ఓ సామాజికవర్గానికి చెందిన వారు కావాలని ఆరోపణలు చేస్తున్నారని,లక్షల్లో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న వారు సాక్షాలతో నిరూపించాలని యల్లంపేట అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం మరిపెడ మండల కేంద్రంలో విలేకరుల సమాశేంలో ఫీల్డ్ అసిస్టెంట్ పై వస్తున్న ఆరోపణలను వారు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించకుండా చేయడం తో పాటు తప్పుడు ఆరోపణలు చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈనెల 23 వ తేదీన జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహించారని,గ్రామంలో సుమారు 24 లక్షల పని జరిగిందన్నారు.దానికి సంబందించి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరూ అంగీకరించిన అనంతరం గ్రామసభ ముగిసిందని,కొన్ని రోజుల అనంతరం కొందరు ఉన్నవి లేనివి అన్ని చెప్పి ప్రజలను,అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. మండలంలో జరిగిన సోషల్ ఆడిట్ (ఒపెన్ పోరం)లో కొన్ని పొరపాట్ల ను గుర్తించిన జిల్లా అధికారులు ఫిల్డ్ అసిస్టెంట్ తో పాటు మిగిలిన అధికారులకు రూ.12000 జరిమానా విధించడం జరిగిందని,కానీ గ్రామంలో కొందరు లక్షల్లో అవినీతి జరిగింది అంటూ..అధికారులకు ఫిర్యాదు చేశారని అవి నిరూపించాలని లేని పక్షంలో బహిరంగంగా మీడియా ముఖంగా క్షమాపణ చెప్పాలన్నారు. అవినీతి ఆరోపణలు నిరూపించకుంటే చట్ట పరంగా ముందుకెళ్తామని,గతంలో కూడా గ్రామంలో మైనార్టీ ఉద్యోగిపై బీసీ లీడర్లు కొందరు ఆరోపణలు చేసి నిరూపించలేదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఐనాల కృష్ణ,వంగూరి బాబు,ఆలేటి బాబు,అయినాల మధు, ఐనాల రాజేష్,ఐనాల మహేష్, అయినాల బాబు,బ్రహ్మం రాకేష్, నవీన్,నరేష్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి 10 లక్షల విరాళం

**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని జర్నలిస్టు కాలని అయ్యప్ప గుట్టపై అయ్యప్ప ఆలయ నిర్మాణానికి గాను దివంగత మాజీ చెన్నూరు శాసన సభ్యులు కుందూరు మధుసూదన్ రెడ్డి కుమార్తె కే. స్వర్ణ దామోదర్ రెడ్డి శనివారం అయ్యప్ప నిర్మాణ కోసం 10 లక్షలు విరాళం ప్రకటించి అందులో శనివారం కమిటీ సభ్యులకు ఐదులక్షల రూపాయల చెక్కును విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు అందరూ అయ్యప్ప ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. పుట్టిన ఊరు కన్న తల్లితండ్రుల జ్ఞాపకార్థంగా సేవ కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆలయాన్ని ఇంత పెద్ద ఎత్తున నిర్మాణం చేయడం అభినందించదగ్గ విషయమని కమిటీ సభ్యులను అభినందించారు. అన్ని వేళలా గ్రామ సేవకు అందుబాటులో ఉంటామని అన్నారు. అనంతరం కమిటీ ఆద్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు.



# పర్యావరణాన్ని రక్షించాలి

**పోటీలో గెలిచిన విద్యార్థులకు అవార్డుల ప్రధానం**

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నేషనల్ గ్రీన్ కార్ప్ తెలంగాణ వారి సౌజన్యంలో వరంగల్ జిల్లా విద్యా శాఖ జిల్లా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి %--%నిరూపయోగ పదార్థలను నుండి వినియోగ పదార్థం " తయారీ పోటీలలోను, మండల స్థాయిలో నిర్వహించిన భౌతిశాస్త్ర ఆన్ లైన్ పోటీలలో పి.యం. శ్రీ.పాఠశాలైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల నర్సంపేట విద్యార్థులు రియాజ్ సుల్తానా,అఖిలేశ్వర్ , స్పందన, సిరిచందన పాల్గొని జిల్లా మరియు మండల స్థాయి ప్రధమ బహుమతి సాధించి ప్రశంస పత్రాలాలతో పాటు, రూ. 3000/- నగదు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు మరియు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కాంతారావు మాట్లాడుతూ మన చుట్టూ రోజువారీగా ఎన్నో పదార్థలను వాడి వృధాగా పడవేస్తున్నాము.ఈ లాంటి నైపుణ్యాలను విద్యార్థులు అలవార్చుకుంటే వాటినుండే సంపద సృష్టించిన బావి జీవితాలను కాపాడడమే కాకుండా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు అలాగే మన నిత్య జీవితాల్లో ఎదురయ్యేసమస్యలను పరిష్కరించుటకు భౌతిక శాస్రం ఎంతో అవసరం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి. అరుణ కుమారి బి. రాజేష్. యస్.వాణి, యన్. రవీందర్ రెడ్డి, పి. రాధిక, ఎ. రవి, యస్. మల్లయ్య, యల్. భాస్కర్, యం. రమేష్, ఎ. సుజాత, బి. నిర్మల, కె. పద్మ, ఎ. దివ్య పాల్గొన్నారు.



### సింగరేణిని తలదన్నే

# విధంగా ఇసుక మాఫియా

మొదటి పేజీ తరువాయి

అయినవోలు మండలానికి ఏ అధికారి వచ్చినప్పటికీ, ఆదాయం ఫుల్ ఉండడంతో వారు సంవత్సరాల కొద్ది ఇక్కడే తిష్ట వేసి వారి ముడుపులు తీసుకుంటూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారనీ మండలవాసులు ఆరోపిస్తున్నారు. నెల తిరిగే సరికి కోట్ల రూపాయలు అక్రమ మార్గంలో బ్లాక్ మనీ సంపాదిస్తున్నారు. అధికారుల కనుసైగల్లో ఇసుక దందా ఇష్టారాజ్యంగా కొనసాగుతోంది. స్థానిక పోలీస్ స్టేషన్ ఎమ్మార్వో కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోక పోవడంతో దర్జాగా ఇసుకరాయిలు ఇసుక మాఫియా చెలరేగిపోతూ ఆడిందే ఆట పాడిందే పాట ఇష్టారాజంగా సాగుతోంది.

**ఇసుకను అరికట్టే అధికారి ఉన్నారా ....** స్థానిక మండల ఎమ్మార్వో విక్రమ్ కుమార్‌పహేహు వివరణ అడగగాపహేహిమైనింగ్ డిపార్ట్మెంట్ ఇసుక మాఫియా పట్టించుకోవాలి స్థానిక ఎస్సై ఇసుక నియంత్రించే విధానంలో అరికట్టాలి. ఇసుక మాఫియా డాన్ ల పైపహేఫ్ ఐ ఆర్‌పహేహమోదు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. గతంలో నాలుగు లక్షల 97 వేల జరిమానా ఇసుక క్వారీ యజమాని పై నేను వేశాను. ఎమ్మార్వో ను అడుగుతే ఎస్ఐ మీద మైనింగ్ డిపార్ట్ ది పూర్తి బాధ్యత ఉంది. మాకు రిజిస్ట్రేషన్ లతోనే టైం సరిపోతోంది అనే విధంగా వివరణ ఇచ్చారు..

**స్థానిక ఎస్సై శ్రీనివాస్ వివరణ....** స్థానిక మండల ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ... నేను ట్రాక్టర్లు పట్టుకొని కోర్టుకు రాస్తున్నాను మరియు ఎమ్మార్వో కు కేసు రాస్తున్నాను. నేను కేసులు రాస్తేనే ఎమ్మార్వో ఫైను వేస్తున్నారు. నేను ప్రస్తుత ఇసుక తీసే మైనింగ్ దగ్గరికి వెళ్లి బండ్లు జెసిబిలు సీజ్ చేసే అధికారం నాకు లేదు. రోడ్డుపై వెళ్తున్న బండ్లను మాత్రమే ఆపే అధికారం నాకు ఉంది. అని ఎస్ఐ వివరణ ఇచ్చారు. ఇలా ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ ఆడ లేక పందిరి కురుస అనే విధంగా దాగుదు , మూతలు ఆడుతూ. నామమాత్రంగా కేసులు కట్టి చూసి చూడనట్లు వదిలేస్తున్నారని చుట్టుపక్కల స్థానిక ప్రజలు రైతులు గుసగుసలాడుతున్నారు.

# బాలల హక్కులను పరిరక్షించాలి

**జిల్లా వైద్యాధికారి మురళీధర్**

**తొర్రూరు, ఫిబ్రవరి 1 ( ప్రజా జ్యోతి ):** బాలల హక్కులను ప్రతి ఒక్కరూ పరిరక్షించాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గుండాల మురళీధర్ అన్నారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో 'బాలల భద్రత–సామాజిక బాధ్యత' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఫోరం జిల్లా అధ్యక్షులు దొనికెన కుమారస్వామి అధ్యక్షత వహించగా తస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి తో కలిసి డిఎంహెచ్ఓ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బాలలతో పని చేయించకుండా వారు చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. బాల్యవివాహాలు, మానవ అక్రమ రవాణా అరికట్టేందుకు కృషి చేయాలి అన్నారు. బాల్యం బలంగా, ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందన్నారు. టస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బాలలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బాలలు కార్మికు లుగా మారుతున్నారని, అటువంటి వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాష్, మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతు సంఘం మండలా అధ్యక్షుడిగా రాయకొమురు

**టేకుమట్ల ఫిబ్రవరి 01(ప్రజాజ్యోతి న్యూస్**

తెలంగాణ రైతు సంఘంమండల అధ్యక్షుడిగా ఉడుత రాయకొమురు ను, కార్యదర్శిగా పోతనవేణి కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజినీకాంత్ తెలిపారు.శనివారం ఆయన మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో మండల కమిటీని నియమించారు. ఈ సందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ..జిల్లాలోకి నకిలీ విత్తనాలు, నకిలీపురుగు మందులు రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పండించిన పంటలకుగిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, రైతులు పండించిన





పంటలకు గిట్టుబాటు ధరను కేంద్ర ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు.లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి) :** శాసనమండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం ఎన్నికపై జిల్లా ఎన్నికల అధికారులు అండ్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. శాసనమండలి ఎన్నికలు సజావుగా, సక్రమంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సికి ఎన్నిక నిర్వహణకు ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న పరిశీలన, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణకు గడువు ఉందని, ఫిబ్రవరి 27న పోలింగ్




జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు వెల్లడి ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ ఉపాధ్యాయ ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 7 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేశామని, 333 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పటిష్ట పర్యవేక్షణకు 20 మంది నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, ఇమాం పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**వెంకటాపురం,ఫిబ్రవరి 01(ప్రజాజ్యోతి) :** వెంకటాపురం మండలంలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరిగింది.అంకన్నగూడెం గ్రామానికి చెందిన తాటి జయమ్మ కు 45 వేలు నూగురు కాలనీకి చెందిన శ్యామల ప్రవీణ్ కు19వేల రూపాయల చెక్కులను వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ తరపున పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,మాజీ జెడ్పిటిసి పాయం రమణ,బాలసాని వేణు,యూత్ మండల అధ్యక్షులు సాయి కృష్ణ,వంకాయల వెంకటేశ్వర్లు,గాందెర్ల నాగేశ్వరరావు,గుండమల్ల కిరణ్,యాసం. కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీకి మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్

**– వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు తెలియజేయండి**

**– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ పిలుపు**

**వెంకటాపురం,ఫిబ్రవరి 01(ప్రజాజ్యోతి) –** ములుగు జిల్లా,వెంకటాపురం మండలం దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ సర్కారు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం లోక్సభలో బడ్జెట్ ను ప్రవేశపెట్టారు.50,65,345 లక్షలకోట్ల బడ్జెట్ లో గ్రామీణ పేదలకు రాయితీలను తగ్గించి బడా కార్పొరేట్లకు రాయితీలను ఇచ్చింది.పేదలకు,రైతాంగానికి సబ్సిడీలను కుదించడాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా వ్యాప్తంగా బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచింది.ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధిహామీ పనికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లను మాత్రమే బడ్జెట్లో చూపించి ఆహార భద్రతకు పెద్ద ఎత్తున కోత విధించిందని అన్నారు.గత సంవత్సరం బడ్జెట్లో 2.75 కోట్లు కేటాయించగా ఇ బడ్జెట్లో 2.4 కోట్లకు కుదించింది.ఇది దేశంలో ఉన్న 24 కోట్ల రేషన్ కార్డుల లబ్ధిదారులకు కోలుకోలేని దెబ్బ తగిలింది.యూరియా సబ్సిడీని గత బడ్జెట్లో 1.19 లక్షల కోట్లు కేటాయించిన ప్రభుత్వం 1.18 లక్షల కోట్లకు కుదించింది.ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇండ్ల నిర్మాణం చేయడానికి గత బడ్జెట్లో 54,500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 32,486 కోట్లకు కుదించింది. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ కేటాయింపులు సంక్షేమ విద్యార్థుల స్కాలర్షిప్లు,ఫీజు రియంబర్స్మెంట్,సామాజిక పింఛన్లు,అంగన్వాడీ కేంద్రాలకు నిధుల కేటాయింపు వంటి వాటి ఊసే లేదు.గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరాకు గత బడ్జెట్లో 70 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఈసారి 67 వేల కోట్లకు కుదించింది. మరొక పక్క ప్రభుత్వ భూములు అమ్మకం ద్వారా 10 లక్షల కోట్లను ఆదాయం సమకూర్చు కుంటామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించడం ఆందోళన కలిగించే అంశం అని తెలిపారు.తక్షణమే ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకొని సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.





# ఏజెన్సీలో అక్రమ నిర్మాణాలు

**– నిలుపుదల చెయ్యాలన్న జీఎస్పి నాయకులు**

**వెంకటాపురం,ఫిబ్రవరి 01(ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా,వెంకటాపురం మండలంలోని కొమరంభీమ్ విగ్రహం వద్ద గోండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకృష్ణ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ ఎాల్గొని మాట్లాడారు.ఏజెన్సీలో 1/70,1/59,పెషా చట్టాలకు కుదిరిద్దంగా వెంకటాపురం మండలం 68 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో గిరిజనేతరులు వ్యాపార%శీ% నిమిత్తం అక్రమంగా భారీగా నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు.గ్రామపంచాయతీ అధికారులు ఏజెన్సీలో చట్టాలకు విరుద్ధంగా నిర్మాణాలకు ఎలా పర్మిషన్ ఇచ్చారని ఆయన మండిపడ్డారు.అదేవిధంగా వెంకటాపురం మండలంలో చట్టాలకు విరుద్ధంగా గ్రావెల్,ఇసుక తోలకాలు విచ్చలవిడిగా జరగడానికి రెవెన్యూ అధికారుల హస్తం ఉందని ఆయన ఆరోపించారు.ఏజెన్సీలో చట్టాలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలు బహుళ అంతస్తులపై ఎల్.టి.ఆర్ కేసులు నమోదు చేయాలని అన్నారు.1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములలో గిరిజనేతరులు అక్రమ బహుళ అంతస్తులు నిర్మిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టి145 సెక్షన్ నమోదు చేయాలని ఆయన తెలిపారు.ఏజెన్సీ చట్టాల మీద అవగాహన లేని అధికారుల వల్లనే ఏజెన్సీలో చట్టాలు అమలు కావడం లేదని అన్నారు.ఏజెన్సీలో ఉద్యోగం చేస్తున్న రెవిన్యూ,గ్రామపంచాయతీ అధికారులకు ఐటీడీఏ పిఓ సొరవ తీసుకొని ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని ఆయన అన్నారు.అక్రమ నిర్మాణాలు బహుళ అంతస్తులపై ఎల్.టి.ఆర్ కేసులు నమోదు చేసే వరకు ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోడి వీరాస్వామి,రేగా రమేష్,చేలె రామారావు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి 1,** శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలను స్థానిక పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఈగ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కట్కూరి నరేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్డు ప్యాకెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో క్యాతం మార్కండేయ వెళ్ళండి సత్యనారాయణ కందుల రమేష్ చింతకింది దశరథం చిప్ప విశ్వనాథం లాకుం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి

**టేకుమట్ల ఫిబ్రవరి 01 ప్రజాజ్యోతి న్యూస్**

మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలిసంఘం మండల అధ్యక్షులు దూడం రాజు ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర చేనేత విభాగం నాయకులు ఆడెపు సంపత్ ముఖ్య అతిథులుగా పాల్గొనీ మండల సంఘం ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరంగా ఉందని వారికి కృతజ్ఞతలు తెలిపినారు. వారితోపాటు పద్మశాలి సంఘంమండల నాయకులు వంగ నరేష్,పోలు రమేష్, దూడం రాములు, మచ్చగిరి సారయ్య,



దూడం బిక్షపతి,పెంట వేణు,ఊషకోయల శంకర్,బండి ప్రసాద్, పెండెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై



**టేకుమట్ల ఫిబ్రవరి 01ప్రజాజ్యోతి న్యూస్**

టేకుమట్ల మండల స్థానిక ఎస్సై దాసరి సుధాకర్ శనివారం జనప్రజావాణి క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, పోలీస్ శాఖకు వారధిగా పత్రికలు పనిచేస్తాయని కొనియాడారు. అనంతరం ఎంపిటిసిల ఫోరంమాజీ మండల అధ్యక్షుడు సంగి రవి, బిజెపిపార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రామచంద్ర రావు ఆధ్వర్యంలో జన ప్రజావాణి క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు అమరేందర్ రెడ్డి,కుమారస్వామి, బిజెపి మండలప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బొంగోని నరేష్,ప్రధాన కార్యదర్శి గొల్లెపెల్లి సంతోష్,ఉపాధ్యక్షులు అంబుల కుమారస్వామి,కార్యదర్శి కన్నూరి రమేష్, కూకట్ల దేవేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలి

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 30**

భూపాలపల్లి తీన్మార్ మల్లన్నటీం ముఖ్య నాయకులు గండు కరుణాకర్ గణపురం మండల బస్వరాజపల్లి లో మేరపల్లి లో పరశురాంపల్లి లో పోస్టర్ ఆవిష్కరణ ఫిబ్రవరి 2 ఆదివారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మైదానంలో నిర్వహించే బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని భూపాలపల్లి తీన్మార్ మల్లన్న టీం నాయకుడు విజ్ఞప్తి చేశారు. గురువారం గణపురం మండల బస్వరాజపల్లి లో బీసీ యుద్ధభేరి సభ పోస్టర్ ను బీసీ సంఘాల నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ వర్గాలకు చెందిన వారే కాకుండా ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారు యుద్ధభేరి సభకు హాజరై సభను విజయవంతం



చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు సైన్ల తిరుపతి చింతకుంట్లరాజు సైన్ల శ్రీనివాస్ గండు తిరుపతి కట్ల మల్లయ్య అశోక్ సింగం సంపత్ గౌడ్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# చెంచుకాలనీ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన తహశీల్దార్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామానుజాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలను స్థానిక తహశీల్దార్ గిరిబాబు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థినుల చదువులను అలాగే విద్యార్థులకు అందించే భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గిరిబాబు మాట్లాడుతూ.. బాలికల విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన వారు అని,వారికి ఉత్తమ బోధన జరిపి వారికి మంచి భవిష్యత్తు అందజేయాలని అన్నారు. ఆశ్రమ బాలికల పాఠశాలలో విద్యార్థినుల కోసం తయారు చేసిన భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రమైన ప్రదేశంలో వంటలు చేయాలని, అనారోగ్యానికి గురికాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి తహశీల్దార్ భోజనం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి ఎస్సై రేఖ అశోక్**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 01:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఎస్సై రేఖ అశోక్ అన్నారు. తెలంగాణ, నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం దేసు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో తడినేలల పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై అవగాహన ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని ఇంటింటా మొక్కలు నాటండి చెట్లను పెంచండి ప్లాస్టిక్ వాడకం నిరోధించండి ఇందనం, విద్యుత్ వినియోగం తగ్గించండి కాలుష్యం నివారించండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు. అనంతరం చౌరస్తాలో ఉపాధ్యాయులు, విద్యార్థులంతా కలసి మానవ హారంగా ఏర్పడి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా అనేక ఉపద్రవాలు వస్తున్నాయన్నారు. వాతావరణ సమతుల్యత దెబ్బతినడంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నట్టు తెలిపారు. పర్యావరణాన్ని నాశనం చేయడం కారణంగా




ఇటువంటి విపత్తులను చవిచూడాల్సి వస్తున్నదని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. హెచ్ఎం దేసు సతీష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి, నీరు, మంచి ప్రకృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి, మొక్కల పెంపకాన్ని ఉద్యమంగా చేపట్టాలని, నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీసీ అధ్యక్షురాలు వెంకట నర్సమ్మ, ఎంపీపీఎస్ హెచ్ఎం దూలం కుమారస్వామి, గ్రీన్ టీచర్ కుమారస్వామి, భరత్ కుమార్, శాకీరాబేగం, రమేష్, శ్రీనివాస్, హేమలత, ముస్తాఖ్, సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక దందాపై జిల్లా కలెక్టర్ ఫోకస్

**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని పలు ఇసుక క్వారీలపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మైనింగ్ శాఖ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాల్సిందేనని ఒకవేళ ఇసుక రిచ్ యాజమాన్యం అవినీతికి పాలు పడితే సహించలేదని పేర్కొన్నారు.



# ఆపరేషన్ స్మైల్ ద్వారా 161 చిన్నారులకు విముక్తి

## వరంగల్ సి పి అంబర్ కిషోర్ ఝూ.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 01, ప్రజా జ్యోతి.**

ఆపరేషన్ స్మైల్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 161 చిన్నరులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. గత నెల జనవరి మొదటి తారీఖు నుండి నెలాకరు వరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో బాల కార్మికులు, బడి మానేసిన 161 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించడం



జరిగింది. ఇందులో 137 మంది బాలలు, 24మంది బాలికలు వున్నారు. బాలల సంరక్షణ గృహానికి తరలించిన వారిలో తెలంగాణకు చెందిన 92, ఇతర రాష్ట్రాలకు 69మంది చిన్నారులు ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. ఈ తనిఖీల్లో చిన్నారులచే పనులు చేయించుకుంటున్నా ఏడుగురు షాపు యజమానులపై కేసులు ఏడు కేసులు నమోదు కాబడ్డాయి. అలాగే ఈ తనిఖీల్లో ఉత్తరప్రదేశ్ చెందిన బాలికను దర్పణ్ యాప్ ద్వారా గుర్తించి బాలికను తల్లిదండ్రులకు అప్పగించడమైనదని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని. ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై బాలల న్యాయ చట్టం అనుసరించి చిన్నారులను పనిలో పెట్టుకున్న యాజమాన్యంకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, 50వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు





**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి. ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ..**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 01, ప్రజా జ్యోతి.**

శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ పి.ప్రావీణ్య ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్నీ, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ , జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 24 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టం గా అమలు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీవోలు రమేష్ రాథోడ్, కే నారాయణ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేల గొంతుల లక్ష డప్పుల సభను విజయవంతం చేయండి



**చలో హైదరాబాద్ గోడపత్రిక ఆవిష్కరించిన నాయకులు**

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి....** భీమదేవరపల్లి మండల లోనీ ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం వేల గొంతులు లక్షల డబ్బులు బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 7న హైదరాబాదులో జరిగే మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో గోడ పత్రికలు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య , మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేసి సబ్బండ సామాజిక వర్గాలకు ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత మందకృష్ణ మాదిగది .హైదరాబాదులో ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతుల లక్షల డప్పులకార్యక్రమాన్ని భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామ మాదిగ ఉద్యమకారులు ప్రతి ఇంటి నుండి ఒక డబ్బు తీసుకొని ఊరుకో బస్సు పెట్టుకుని సద్ది కట్టుకొని హైదరాబాద్ చేరుకొని వేల గొంతుల లక్షల డబ్బుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో రేణి కుంట్ల బిక్షపతి మాదిగ ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కండే సుధాకర్ ,అంబేద్కర్ సంఘ నాయకులు కాంగ్రెస్ నాయకులు గజ్జల సురేష్ ,తాళ్ల పెల్లి ఆశీర్వాదం, శిఖ సురేష్, బుగ్గ సుధీర్ ,మాడుగుల వీరస్వామి ,మాడుగుల పోచయ్య, మాడుగుల బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళినీ పకడ్బందీగా అమలు చేయాలి





**జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 01, ప్రజా జ్యోతి.**

అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళినీ పకడ్బందీగా అమలు చేయుటకు సహకరించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి కోరారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు శాసనమండలి వరంగల్,ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయుల నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికలలో పూర్తి సహకారం అందించాలని కోరారు. ఫిబ్రవరి 27 తేదీన జరగనున్న ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు ఏమైనా ఉంటే వాటిని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీలప్రతినిధులకు పోలింగ్ కేంద్రాల జాబితాను, కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల ప్రవర్తన నియమా వలిని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ పోలింగ్ కేంద్రాల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు రమేష్ రాథోడ్, కే నారాయణ భారత జాతీయ కాంగ్రెస్ నుంచి ఇ.వి.శ్రీనివాసరావు, టిడిపి నుంచి కే. శ్యాంసుందర్, వైఎస్ఆర్సిపి నుంచి రజినీకాంత్, సిపిఐ (ఎం) నుంచి ప్రభాకర్ రెడ్డి, టిఆర్ఎస్ నుంచి ప్రవీణ్ కుమార్, బీఎస్పీ నుంచి ఎం.మణి, బిజెపి నుంచి నర్మెట్ట శ్రీనివాసరావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి....**ధర్మారం గ్రామానికి చెందిన బహుజన బాంధవుడు, సామాజిక విప్లవ నాయకుడు, పేద ప్రజల ఆశాజ్యోతి, రాజ్యాధికారం లక్ష్యంగా ముందుసాగిన పోరాటయోధుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ మాజీ అధ్యక్షులు చెప్యాల ప్రభాకర్ జనవరి 14న పరమపదించినారని తెలుసుకొని వారి స్వగృహానికి విచ్చేసి ఘన నివాళులు అర్పించిన హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ముల్కనూర్ సహకార సొసైటీ అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి .ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాల్లో పల్లె పల్లెనా బహుజన సిద్ధాంతాన్ని , పూలే ఆలోచన విధానాన్ని,అంబేద్కర్ రాజ్యాధికార లక్ష్యాన్ని, కాన్సిరాం పని విధానాన్ని పునికి పుచ్చుకొని పేద ప్రజల్లో నిలిచిపోయిన బహుజన సామాజిక విప్లవ కెరటం చెప్యాలా ప్రభాకర్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచినటువంటి బహుజన అంబేద్కర్ విప్లవ నాయకుడు చెప్యాల ప్రభాకర్ అని అన్నారు .తర్వాత పూలమాలతో ప్రభాకర్ ఫోటోకి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ కుటుంబ సభ్యులు,చెప్యాల ప్రకాష్,ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క దావీదు, మాజీ సర్పంచ్ పప్పు పోచయ్య, కాంగ్రెస్ నాయకులు చందర్ రావు,గూడెల్లి నాగరాజు ,సల్ల కిరణ్,ఎలబాక సురేష్ ,అందే సాల్మన్ ,కాదాసు మైసయ్య, కొత్తకొండ మాజీ ఎంపీటీసీ కంకల సమ్మయ్య, కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ పిడిశెట్టి కనకయ్య , ముల్కనూర్ సొసైటీ కమిటీ సభ్యురాలు కంకల భాగ్య సదానందం,ముల్కనూరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య మంగ రామచంద్ర%శీ%, మాడుగుల సంపత్ , జోడుముంతల వెంకటస్వామి , మాజీ సర్పంచ్ సిద్ధమల్ల శ్రీనివాస్ రజిత, లక్ష్మణ్ నాయక్, వనష్,సిద్ధమల్ల రాజమౌళి సహకార సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తగిన ధర ఇచ్చేవరకు భూములు ఇవ్వం..

**రెవెన్యూ అధికారులకు తేల్చి చెప్పిన రైతులు**

**దామెర, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి):**

గ్రీన్ ఫీల్డ్ హై వే లో భూములు కోల్పోయిన రైతులకు తగిన ధర ఇచ్చే వరకు భూములు ఇవ్వమని రైతులు తేల్చి చెప్పారు. శనివారం దామెర మండల రెవెన్యూ పరిధిలో ఉన్న పులకుర్తి గ్రామ నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ బాధితులను దామెర మండల పోలీస్ శాఖ వారి తరఫున రెవెన్యూ అధికారులు పులుకుర్తి గ్రామ భూ బాధితులను అధికారులు పిలిచారు. తమ భూములకు తగిన ధరను నిర్ణయించలేదు.. కాబట్టి మేము మా భూములను ఇవ్వము అని రైతులు అధికారులకు తెలిపారు.



